# ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.,

**ధర్మారం శాఖ, జి॥ పెద్దపల్లి (తెలంగాణ రాష్ట్రం)**

## ఆస్థి వేలం ప్రకటన

ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., ధర్మారం శాఖ, ధర్మారం, పెద్దపల్లి జిల్లా వారికి తనఖా క్రింద ఉంచబడిన స్థిరాస్తిని సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం 2002 ప్రకారము తేది 31-07-2024 నాటికి సెక్యూర్డ్ రుణం రూ॥ 13,08,308/- (అక్షరాల రూపాయలు పదమూడు లక్షల ఎనిమిది వేల మూడు వందల ఎనిమిది మాత్రమే) మరియు నిరర్ధక ఆస్తిగా మారిన తేది నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు తిరిగి రాబట్టుకొనుటకు ఆస్తి అమ్మకమునకు రాబడినది.

**a) వేలం తేది & సమయం** : 05-02-2025 & ఉదయం 11:00 గంటలకు.

**b) వేలం జరుగు ప్రదేశం** : ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., ధర్మారం శాఖ, # 2-72, ఎస్.బి.హెచ్.దగ్గర, గ్రా॥,మం॥ ధర్మారం.

**c) రిజర్వ్ ప్రైస్** : రూ॥ 69,18,150 /- (అక్షరాల రూపాయలు అరవై తొమ్మిది లక్షల పద్దెనిమిది వేల ఒక వంద యాబై మాత్రమే).

**d) సెక్యూర్డ్ ఋణం మొత్తం** : తేది 31-07-2024 నాటికి సెక్యూర్డ్ రుణం రూ॥ 13,08,308/- (అక్షరాల రూపాయలు పదమూడు లక్షల ఎనిమిది వేల మూడు వందల ఎనిమిది మాత్రమే) మరియు నిరర్ధక ఆస్తిగా మారిన తేది నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

**e) ఋణగ్రహీత పేర్లు** : **1.** శ్రీ చొప్పదండి రాజేష్, తండ్రి వెంకటి, **2.** శ్రీమతి చొప్పదండి వసంత భర్త రాజేష్.

**f) తాకట్టుదారు పేర్లు** : శ్రీ చొప్పదండి రాజేష్, తండ్రి వెంకటి.

**సరిహద్దులతో సహ స్తిరాస్థుల యొక్క వివరములు**

పెద్దపల్లి జిల్లా, ధర్మారం గ్రామము & మండలంలోని, సర్వే నెం. 239 లోగల ఆర్. సి. సి ఇ. నెం. 10-14/3 యొక్క మొత్తం విస్తీర్ణం 378.56 చ॥ గ॥లు లేదా & 317.99 చ॥ మీ॥, గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 2068.62 చ॥ ఫీ॥, ఫస్ట్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 2068.62 చ॥ ఫీ॥.

**-: హద్దులు :-**

**తూర్పు:** అమిరిపెల్లి రాజయ్య, భుచ్చయ్య గార్ల స్థలం, **పడమర:** నాదెం లక్ష్మయ్య & నాదెం రామస్వామి
**ఉత్తరం:** చింతపండు నర్సింగం & మహమ్మద్ హూసెన్ గార్ల స్థలం, **దక్షిణం:** 15 ఫీట్ల రోడ్డు.

**ఆస్థి వేలం యొక్క నియమ నిబంధనలు:**

**i)** పైన సూచించిన ఆస్తి ఏది, ఎక్కడ, ఎలా ఉన్నదో అదే పరిస్థితిలో వేలం వేయబడును.

**ii)** వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగల బిడ్డర్లు వేలం వేయబడుతున్న ఆస్తి యొక్క రిజర్వ్ ప్రైస్‌లో 10% (అనగా రూ॥ 6,91,815/-) తత్సమానమైన మొత్తాన్ని వాపసు వచ్చే ధరావత్తు క్రింద వేలం మొదలయ్యే సమయం కంటే ముందుగా నగదు రూపంలో లేదా ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., ధర్మారం శాఖ, ధర్మారం వద్ద చెల్లించబడేలా బ్యాంకర్స్ చెక్కు లేదా డి.డి రూపంలో జమ చేయవలెను.

**iii)** అత్యధిక బిడ్డర్‌కు ఆస్తి అమ్మబడును. సఫలీకృతుడైన బిడ్డర్, బిడ్ మొత్తంలో 25% మొత్తాన్ని అదేరోజు అనగా వేలము జరిగిన రోజు నగదు/ఏదేని జాతీయ బ్యాంకు నుండి పొందిన డి.డి ద్వారా డిపాజిట్ చేయాలి మరియు మిగతా సొమ్ము మొత్తమును అమ్మకం జరిగిన తేది నుండి 15 రోజులలో చెల్లించవలెను.

**iv)** బిడ్ మొత్తం మరియు ఏవైన ఇతర ఖర్చులు చెల్లించిన తర్వాతనే సఫలీకృతుడైన బిడ్డర్ పేరిట మాత్రమే అమ్మకం సర్టిఫికెట్ జారీ చేయబడును. సఫలీకృతుడైన బిడ్డర్ అమ్మకం సర్టిఫికెట్ తన పేరిట రిజిస్ట్రేషన్ పొందుటకు అన్ని ఖర్చులు అనగా స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషను ఫీజు వగైరాలు భరించవలెను.

**v)** సఫలీకృతుడైన బిడ్డర్ అమ్మకం నియమాలు, ఇతర బాధ్యతలు నెరవేర్చుటలో విఫలమైన పక్షంలో, ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ధరావత్తు మరియు చెల్లించిన ఏ ఇతర మొత్తములైనా బ్యాంకు వారు తిరిగి చెల్లించరు.

**vi)** అమ్మకానికి ముందే ఆస్తికి సంబందించిన చట్టబద్ధమైన బకాయిలు, ఆస్తి పన్ను బకాయిలు, విద్యుత్ బకాయిలు వగైరాలు గురించి కొనుగోలుదారులు స్వయంగా విచారణ చేసుకొనవలెను. పై ఆస్తికి సంబందించి ఎలాంటి ఇతర బకాయిల గురించి బ్యాంకు వారికి తెలియదు.

**vii)** ఎట్టి కారణం తెలుపకనే వేలం వాయిదా వేయుట / రద్దు చేయుటకు లేదా బిడ్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు ఆథరైజ్డ్ ఆఫీసర్‌కు హక్కు కలదు మరియు ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఈ అమ్మకానికి సంబందించిన ఏ నియమ నిబందనలైనా మార్పు చేయు అధికారం కలదు.

**viii)** ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి తనిఖీకి మరియు ఇతర వివరాలకు బ్రాంచి మేనేజర్, ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., ధర్మారం శాఖ ఫోన్ 8333903706, 8333903705 నందు అన్ని పని దినములలో ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 6 గం॥ల లోపు సంప్రదించవచ్చును మరియు ఆస్తికి సంబందించి స్వయంగా మదింపు చేసుకొనుటకు / విచారించుకొనుటకు వారికి స్వేచ్ఛ కలదు.

**ix)** బిడ్ మొత్తాన్ని రిజర్వ్ ప్రైజ్‌పై రూ॥ 5,000/- మరియు అంతకంటే ఎక్కువ గుణిజాలలో మాత్రమే పెంచబడును.

సం॥ అధీకృత అధికారి,
ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి.,
ధర్మారం శాఖ

స్థలం: ధర్మారం
తేది: 31-12-2024